22-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఎప్పుడైతే బుద్ధియోగము దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాల నుండి తెగిపోయి ఉంటుందో, అప్పుడే మీ అవ్యభిచారీ ప్రేమ ఒక్క తండ్రితో జోడింపబడగలదు"

ప్రశ్న:- పిల్లలైన మీ రేస్ ఏమిటి? ఆ రేస్ లో ముందుకు వెళ్ళేందుకు ఆధారము ఏమిటి?

జవాబు:- మీది 'పాస్ విత్ ఆనర్' గా అయ్యే రేస్. ఈ రేస్ కు ఆధారము బుద్ధియోగము. బుద్ధియోగము ఎంతగా తండ్రితో జోడింపబడి ఉంటుందో అంతగా పాపాలు అంతమవుతాయి మరియు స్థిరమైన, అఖండమైన, సుఖ-శాంతిమయమైన 21 జన్మల రాజ్యం ప్రాప్తిస్తుంది. దీని కొరకు తండ్రి సలహా ఇస్తున్నారు - పిల్లలూ, నిద్రను జయించేవారిగా అవ్వండి. ఒక ఘడియ, అర్ధ ఘడియ అయినా స్మృతిలో ఉంటూ-ఉంటూ అభ్యాసాన్ని పెంచుతూ వెళ్ళండి, స్మృతి యొక్క రికార్డునే ఉంచండి.

పాట:- వారు మా నుండి దూరము కాలేరు, వారి పట్ల మా హృదయములో ఉన్న ప్రేమ దూరము కాదు... (నా వహ్ హమ్సే జుదా హోంగే, నా ఉల్ఫత్ దిల్ సే నికలేగీ...)

ఓం శాంతి. పిల్లలు పాటను విన్నారు. ఉల్ఫత్ అనగా ప్రేమకు మరో పదము, ఇప్పుడు పిల్లలైన మీ ప్రేమ అనంతమైన తండ్రి అయిన శివునితో జోడింపబడి ఉంది. బి.కె.లైన మీరు వారిని తాతగారు అని అంటారు. తమ బాప్ దాదా (తండ్రిగారు, తాతగారు) యొక్క వృత్తి గురించి తెలియని మనుష్యులెవ్వరూ ఉండరు. ఇంత ఎక్కువ మంది, మేము బ్రహ్మాకుమార-కుమారీలము అని చెప్పుకునేటువంటి సంస్థ ఇంకేదీ లేదు. మాతలైతే కుమారీలు కారు, అయినా బ్రహ్మాకుమారీలుగా ఎందుకు పిలువబడతారు? వీరు బ్రహ్మా ముఖవంశావళి. ఇంతమంది బ్రహ్మాకుమార-కుమారీలంతా ప్రజాపిత బ్రహ్మాకు ముఖవంశావళి, ఒక్క తండ్రికి కుమార్తెలు. బ్రహ్మా యొక్క కర్తవ్యము గురించి కూడా తెలుసుకోవాలి. బ్రహ్మా ఎవరి సంతానము? శివుని సంతానము. శివుని యొక్క ముగ్గురు పిల్లలైన బ్రహ్మా, విష్ణు, శంకరులు సూక్ష్మవతనవాసులు. ఇప్పుడు ప్రజాపిత బ్రహ్మా అయితే స్థూలవతనవాసి అయి ఉండాలి. ఇంతమంది - మేము ప్రజాపిత బ్రహ్మా యొక్క ముఖవంశావళి అని చెప్పుకుంటారు. కుఖవంశావళి కాలేరు. వీరెవ్వరూ గర్భం ద్వారా జన్మించినవారు కారు. అంతేకాక, ఇంతమంది బ్రహ్మాకుమార-కుమారీలుగా ఎలా పిలువబడుతున్నారు అని మిమ్మల్ని ఎవరూ అడగరు కూడా. మాతలు కూడా బ్రహ్మాకుమారీలు, కావున తప్పకుండా బ్రహ్మాకు పిల్లలు బ్రహ్మా ముఖవంశావళి. వీరంతా ఈశ్వరుని సంతానము. ఈశ్వరుడు ఎవరు? వారు పరమపిత పరమాత్మ, రచయిత. వారు దేనిని రచిస్తారు? స్వర్గమును. కావున తప్పకుండా తమ మనుమలు-మనుమరాళ్ళకు స్వర్గ వారసత్వాన్ని ఇస్తారు. రాజయోగాన్ని నేర్పించడానికి వారికి శరీరము కావాలి. లేదంటే ఊరికే ఏమైనా ఈ హోదాలో ఉంటారా. శివబాబా కూర్చొని బ్రహ్మా ముఖవంశావళికి మళ్ళీ రాజయోగాన్ని నేర్పిస్తారు ఎందుకంటే మళ్ళీ స్వర్గాన్ని స్థాపన చేస్తారు. లేదంటే ఇంతమంది బ్రహ్మాకుమార-కుమారీలు ఎక్కడి నుండి వస్తారు? ఇది ఆశ్చర్యము, కనీసం ఎవరూ ధైర్యం చేసి అడగరు కూడా! ఎన్ని సెంటర్లు ఉన్నాయి! మీరు ఎవరు, మీ పరిచయాన్ని ఇవ్వండి? అని అడగాలి. మనము ప్రజాపిత బ్రహ్మాకు కుమార-కుమారీలము మరియు శివునికి మనుమలు-మనుమరాళ్ళము అన్నది స్పష్టముగా తెలుసు. మనము వారికి పిల్లలుగా అయ్యాము, వారిపై మనకు ప్రేమ ఉంది. శివబాబా కూడా అంటారు - అందరి నుండి ప్రేమను మరియు బుద్ధియోగాన్ని తెంచి నా ఒక్కరితోనే జోడించండి. నేను మీకు బ్రహ్మా ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తున్నాను కదా మరియు బ్రహ్మాకుమార-కుమారీలైన మీరు వింటున్నారు కదా. ఇది ఎంతటి సహజమైన స్పష్టమైన విషయము. కనీసం అడగనైనా అడగండి. ఇది గోశాల. శాస్త్రాలలో బ్రహ్మా యొక్క గోశాల కూడా మహిమ చేయబడింది. వాస్తవానికి ఇది శివబాబా యొక్క గోశాల, శివబాబా ఈ సందిగణంలోకి వస్తారు కావున గోశాల అన్న పదము ఉన్న కారణంగా శాస్త్రాలలో గోవులు మొదలైనవాటిని చూపించారు. శివజయంతి జరుపుకుంటారు కావున తప్పకుండా శివుడు వచ్చి ఉంటారు. తప్పకుండా ఎవరో ఒకరి తనువులోకి వచ్చి ఉంటారు. ఇది గాడ్ ఫాదర్ యొక్క స్కూల్ అని మీకు తెలుసు. శివ భగవానువాచ - జ్ఞానసాగరుడు, పతితపావనుడు వారే. శ్రీకృష్ణుడైతే స్వయం పావనమైనవారు, వారికి పతిత తనువులోకి రావాల్సిన అవసరమేముంది. దూరదేశములో ఉండేవారు పరాయి దేశములోకి వచ్చారు... అన్న గాయనం కూడా ఉంది. శరీరము కూడా పరాయిదే. కావున తప్పకుండా శివబాబా వీరిని రచించి ఉంటారు, ఆ తర్వాతనే మనుష్య సృష్టి రచింపబడుతుంది. కావున వీరు బాప్ దాదా అని నిరూపించబడింది. ప్రజాపిత బ్రహ్మా - ఆదిదేవ్, మహావీర్ ఎందుకంటే వారు మాయపై విజయాన్ని పొందారు. జగదాంబ కూడా మహిమ చేయబడ్డారు, శ్రీలక్ష్మి కూడా

మహిమ చేయబడ్డారు. జగదాంబ బ్రహ్మ పుత్రిక అయిన సరస్వతి అని ప్రపంచానికి తెలియదు. ఆమె కూడా బ్రహ్మాకుమారియే. ఈమె కూడా బ్రహ్మాకుమారియే. శివబాబా బ్రహ్మ ముఖము ద్వారా ఈమెను తమవారిగా చేసుకున్నారు. ఇప్పుడు వీరందరి బుద్ధియోగము (ప్రేమ) వారితో జోడింపబడి ఉంది. ప్రేమను పరమాత్మతో జోడించండి అని అంటూ ఉంటారు కూడా. మిగిలిన వారందరితో సంబంధాన్ని తెంచి ఒక్కరితో జోడించండి. భగవంతుడు వారు ఒక్కరే, కానీ వారి గురించి తెలియదు. ఇంతకీ ఎలా తెలుసుకోగలరు? ఎప్పుడైతే తండ్రి వచ్చి తమ పరిచయాన్ని ఇస్తారో, అప్పుడు నిశ్చయము ఏర్పడుతుంది. ఈ రోజుల్లోనైతే ఆత్మయే పరమాత్మ అని నేర్పించారు... దాని వలన సంబంధమే తెగిపోయింది. ఇప్పుడు పిల్లలైన మీరు వాస్తవానికి సత్యాతి-సత్యమైన సత్యనారాయణ కథను వింటారు. వారు సుఖదేవుడు మరియు మీరు వ్యాసులు. గీతలో కూడా వ్యాసుని పేరు ఉంది కదా. అతను మానవుడు. కానీ సత్యమైన వ్యాసులు మీరే. మీరు ఏ గీతనైతే తయారుచేస్తారో అది కూడా వినాశనమైపోతుంది. అసత్యమైన గీత మరియు సత్యమైన గీత ఇప్పుడే ఉన్నాయి. సత్యఖండములో అసత్యము అన్న మాటే ఉండదు. మీరు తాతగారి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నారు, ఇది ఈ బాబా యొక్క ఆస్తి కాదు. స్వర్గ రచయిత శివబాబా, అంతేకానీ బ్రహ్మ కాదు. బ్రహ్మ మనుష్య సృష్టికి రచయిత. బ్రహ్మ ముఖ కమలం నుండి బ్రాహ్మణ వర్ణము రచింపబడింది. మీరు శివునికి మనుమలు అనగా ఈశ్వరీయ సాంప్రదాయము వారు. వారు మిమ్మల్ని తమవారిగా చేసుకున్నారు. గురువుకు మనుమలు అని పిలువబడతారు కదా. ఇప్పుడు మీరు సద్గురువుకు మనుమలు మరియు మనుమరాళ్ళు. వారైతే కేవలం మనుమలు మాత్రమే అనగా అక్కడ పురుషులే ఉంటారు. మనుమరాళ్ళు ఉండరు. సద్గురువైతే ఒక్క శివబాబాయే. సద్గురువు లేకపోతే అంతా ఘోర అంధకారమేనని అంటూ ఉంటారు. బ్రహ్మాకుమార-కుమారీలు అన్న మీ పేరు చాలా అద్భుతమైనది. తండ్రి ఎంతగా అర్థం చేయిస్తారు, కానీ చాలామంది పిల్లలు అర్థం చేసుకోరు. తండ్రి అంటారు - అనంతమైన తండ్రినైన నన్ను తెలుసుకోవడం ద్వారా మీరు అన్నింటినీ తెలుసుకుంటారు. సత్య-త్రేతాయుగాలలో సూర్యవంశీ, చంద్రవంశీ రాజ్యముండేది. తర్వాత రావణ రాజ్యములో బ్రహ్మ యొక్క రాత్రి ప్రారంభమవుతుంది. ప్రాక్టికల్ గా బ్రహ్మాకుమార-కుమారీలు మీరే. సత్యయుగాన్నే స్వర్గమని అంటారు, అక్కడ నెయ్యి, పాల నదులు ప్రవహిస్తాయి. ఇక్కడైతే నెయ్యి లభించనే లభించదు. తండ్రి అంటారు - పిల్లలూ, ఈ పాత ప్రపంచము ఇప్పుడు వినాశనమవ్వనున్నది. ఒకరోజు ఈ ప్రపంచానికి నిప్పు అంటుకుంటుంది, అందరూ అంతమైపోతారు, ఆ తర్వాత నా నుండి ఇక వారసత్వాన్ని పొందలేరు.

నేను వచ్చినప్పుడు తప్పకుండా శరీరాన్ని అద్దెకు తీసుకోవాల్సి ఉంటుంది. ఇల్లు అయితే కావాలి కదా. బాబా ఎంత చక్కగా రమణీకమైన రీతిలో అర్థం చేయిస్తారు. మీరు ఇప్పుడు నా ద్వారా అన్నీ తెలుసుకున్నారు. ఈ సృష్టిచక్రము ఎలా తిరుగుతుంది అన్నది ఎవ్వరికీ తెలియదు. 84 జన్మలు ఎవరు తీసుకుంటారు? అందరూ అయితే తీసుకోరు. తప్పకుండా మొదట వచ్చే దేవీ-దేవతలే 84 జన్మలు తీసుకుంటారు. ఇప్పుడు వారికి మళ్ళీ నేను రాజయోగాన్ని నేర్పిస్తాను. భారత్ ను మళ్ళీ నరకము నుండి స్వర్గముగా తయారుచేయడానికి నేను వస్తాను. దీనిని నేను విముక్తి చేస్తాను. తర్వాత మార్గదర్శకునిగా అయి తిరిగి తీసుకువెళ్తాను కూడా. నన్ను జ్యోతిస్వరూపుడని కూడా అంటారు. జ్యోతిస్వరూపుడు కూడా రావాల్సి ఉంటుంది, వారు స్వయం అంటారు - పిల్లలూ, నేను మీ తండ్రిని. నా జ్యోతి ఎప్పుడూ ఆరిపోదు. వారు భృకుటి మధ్యలో ఉండే నక్షత్రము. మిగిలిన ఆత్మలందరూ ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటారు. కావున ఆత్మ రూపీ నక్షత్రములో 84 జన్మల పాత్ర అవినాశీగా నిశ్చితమై ఉంది. 84 జన్మలను అనుభవించి మళ్ళీ మొదటి నెంబర్ నుండి ప్రారంభిస్తారు. యథా రాజా రాణి తథా ప్రజా. లేకపోతే ఆత్మలో ఇంతటి పాత్ర ఎక్కడి నుండి నిండిందో చెప్పండి. దీనిని చాలా గుహ్యమైన, అద్భుతమైన విషయమని అంటారు. మొత్తం మనుష్య సృష్టిలోని ఆత్మలందరి పాత్ర నిశ్చితమై ఉంది. నాలో ఈ పాత్ర ఉంది, అది కూడా అవినాశీగా ఉందని అంటారు. అందులో ఎటువంటి మార్పు జరుగదు. నా పాత్ర గురించి బ్రహ్మాకుమార-కుమారీలకు తెలుసు. పాత్రను బయోగ్రఫీ అని అంటారు. ప్రజాపిత బ్రహ్మ ఉన్నారు కావున తప్పకుండా జగదాంబ కూడా ఉంటారు. ఆమె కూడా శూద్రుని నుండి బ్రాహ్మణిగా అయ్యారు. కావున పిల్లలైన మీకు తెలుసు - మన ప్రేమ తండ్రితో జోడింపబడి ఉంది మరియు మనకు ఒక్కరితోనే ప్రేమ ఉంది. అవ్యభిచారీ ప్రేమ కలగడానికి పెద్ద సమయము పట్టదు. మాయా పిల్లి కూడా తక్కువేమీ కాదు. కొందరు స్త్రీలు ఉంటారు, వారికి పరస్పరంలో ఈర్ష్య కలుగుతూ ఉంటుంది. అలాగే మనం కూడా శివబాబా పట్ల ప్రేమను పెట్టుకుంటే మాయకు ఈర్ష్య కలుగుతుంది, అందుకే తుఫానులు తీసుకొస్తుంది. మీరు పాచికల ఆటలో గెలవాలని అనుకుంటారు కానీ మాయ రూపీ పిల్లి ఆట చెదిరిపోయేలా చేస్తుంది. మీరు గృహస్థ వ్యవహారములో ఉంటారు, కేవలం మీ బుద్ధియోగాన్ని దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాల నుండి తొలగించి నన్ను స్మృతి చేయండి అని అంటాను. నేను మీ అతి ప్రియమైన తండ్రిని. ఒకవేళ నా శ్రీమతంపై నడిచినట్లయితే నేను మిమ్మల్ని స్వర్గానికి యజమానులుగా

చేస్తాను. బ్రహ్మా యొక్క సలహా కూడా ప్రసిద్ధమైనది. కావున తప్పకుండా బ్రహ్మా యొక్క పిల్లలది కూడా ప్రసిద్ధమవుతుంది. వారు కూడా ఇటువంటి సలహానే ఇచ్చి ఉంటారు. ఈ మొత్తం సృష్టిచక్రానికి సంబంధించిన సమాచారాన్ని అయితే ఒక్క తండ్రియే తెలియజేస్తారు. పిల్లలు మొదలైనవారిని సంభాళించండి కానీ బుద్ధియోగము తండ్రితో జోడించి ఉండాలి. ఇది స్మశానవాటిక అని, మనం పరిస్తాన్ లోకి వెళ్తామని భావించండి. ఇది ఎంత సహజమైన విషయము.

తండ్రి అర్థం చేయిస్తారు - ఏ సాకారీ లేక ఆకారీ దేవతతో బుద్ధియోగాన్ని జోడించకండి. తండ్రి మధ్యవర్తిగా అయి చెప్తున్నారు. ఆత్మలు మరియు పరమాత్మ చాలా కాలం దూరంగా ఉన్నారని పాడుతారు కదా. ఇప్పుడు చాలా కాలం నుండి వేరై ఉన్నవారైతే దేవీ-దేవతలు. వారే మొట్టమొదట పాత్రను అభినయించేందుకు వస్తారు. సద్గురువు మధ్యవర్తిగా లభించినప్పుడు సుందర మిలనం జరిపారు. వారు మధ్యవర్తి రూపంలో అంటారు - నన్నొక్కరినే స్మృతి చేయండి మరియు మేము కామచితి నుండి దిగి జ్ఞానచితిపై కూర్చుంటాము అని ప్రతిజ్ఞ చేయండి. అప్పుడిక మీరు రాజ్యభాగ్యాన్ని తీసుకుంటారు. ఇటువంటి అతి ప్రియమైన తండ్రిని మేము ఎంత సమయము స్మృతి చేస్తున్నాము అని మీ వద్ద రికార్డును ఉంచండి. కన్య రాత్రి-పగలు పతిని తలుచుకుంటూ ఉంటుంది కదా. తండ్రి అంటారు - ఓ నిద్రను జయించే పిల్లలూ, ఇప్పుడు పురుషార్థము చేయండి. ఒక ఘడియ, అర్ధ ఘడియ... నుండి మొదలుపెట్టి, ఇక మెల్ల-మెల్లగా పెంచుతూ వెళ్ళండి. నాతో యోగాన్ని జోడించినట్లయితే పాస్ విత్ ఆనర్ అవుతారు. ఇది బుద్ధి యొక్క రేస్. దీనికి సమయం పడుతుంది, బుద్ధియోగము ద్వారానే పాపాలు కట్ అవుతాయి మరియు మీరు స్థిరమైన, అఖండమైన, సుఖ-శాంతిమయమైన 21 జన్మల రాజ్యాన్ని పొందుతారు. కల్పక్రితము కూడా చేసారు, ఇప్పుడు మళ్ళీ రాజ్యభాగ్యాన్ని తీసుకోండి. కల్పకల్పమూ మనమే స్వర్గాన్ని తయారుచేస్తాము, రాజ్యము చేస్తాము. మళ్ళీ మనల్నే మాయ నరకవాసులుగా చేస్తుంది. ఇప్పుడు మనము రాముని సాంప్రదాయము వారము. మనకు వారిపై ప్రేమ ఉంది. తండ్రి మనకు తమ పరిచయాన్ని ఇచ్చారు. తండ్రి స్వర్గ రచయిత. మనం వారి పిల్లలమన్నప్పుడు మరి మనం నరకంలో ఎందుకు పడి ఉన్నాము? తప్పకుండా ఇంతకుముందు ఎప్పుడో స్వర్గములో ఉండేవారము. తండ్రి అయితే స్వర్గాన్ని రచించారు. బ్రహ్మాకుమార-కుమారీలు అందరికీ ప్రాణదానాన్ని ఇచ్చేవారు, కావున వారి ప్రాణాలను ఎప్పుడూ మృత్యువు నియమవిరుద్ధంగా, అకాలముగా తీసుకువెళ్ళదు. అక్కడ అకాలమృత్యువులు జరగడం అసంభవము. అక్కడ ఏడుపు కూడా ఉండదు. శ్రీకృష్ణుడు ఏ విధంగా జన్మ తీసుకుంటారు అనేది మీరు సాక్షాత్కారములో కూడా చూసారు. ఒక్కసారిగా మెరుపు మెరుస్తుంది. సత్యయుగపు మొదటి రాకుమారుడు కదా. శ్రీకృష్ణుడు నంబరు వన్ సతోప్రధానమైనవారు, ఆ తర్వాత సతో, రజో, తమోలలోకి వస్తారు. ఎప్పుడైతే శరీరము తమోగా, శిథిలావస్థకు చేరుకుంటుందో, అప్పుడు ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటారు. ఈ అభ్యాసాన్ని ఇక్కడే చేయడం జరుగుతుంది. బాబా, ఇప్పుడు మేము మీ వద్దకు వస్తాము, మళ్ళీ అక్కడి నుండి మేము స్వర్గములోకి వెళ్ళి కొత్త శరీరాన్ని తీసుకుంటాము. ఇప్పుడైతే తిరిగి బాబా వద్దకు వెళ్ళాలి కదా. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అకాల మృత్యువు నుండి రక్షించుకునేందుకు అందరికీ ప్రాణదానమును ఇచ్చే సేవ చేయాలి. రావణ సాంప్రదాయాన్ని రాముని సాంప్రదాయముగా తయారుచేయాలి.

2. హృదయము యొక్క ప్రేమను ఒక్క తండ్రిపై ఉంచాలి. బుద్ధియోగాన్ని భ్రమింపజేయకూడదు, నిద్రను జయించి స్మృతిని పెంచుతూ వెళ్ళాలి.

వరదానము:- శ్రీమతమనుసారంగా జీ హజూర్ అంటూ, హజూర్ ను హాజరు అయినట్లు అనుభవము చేసే సర్వ ప్రాప్తి సంపన్న భవ

ఎవరైతే ప్రతి విషయములో శ్రీమతమనుసారంగా ''జీ హజూర్-జీ హజూర్'' (చిత్తం ప్రభు) అని అంటారో, అలా పిల్లలు జీ హజూర్ (చిత్తం ప్రభు) అని అనటము మరియు తండ్రి పిల్లల ముందు హాజిర్ హజూర్ (ప్రభువు హాజరు) అవ్వటము జరుగుతుంది. ఎప్పుడైతే ప్రభువు హాజరు అవుతారో అప్పుడు ఏ విషయములోనూ లోటు ఉండదు, సదా సంపన్నులుగా అవుతారు. దాత మరియు భాగ్య-విధాత -

ఇరువురి ప్రాప్తుల భాగ్యపు సితార మస్తకముపై మెరవడం మొదలవుతుంది.

స్లోగన్:- పరమాత్మ వారసత్వానికి అధికారులుగా అయి ఉన్నట్లయితే ఆధీనత రాజాలదు.